

లబ్దిదారులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

మెయిన్‌లో...


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 18 మే, 2024 | పేజీలు : 3


# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



మెయిన్‌లో...

# 'అమ్మ ఆదర్శ' పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులన్నింటిని పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పాల్గొని మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో పనులు చేపట్టడానికి అని రకాల చర్యలు తీసుకుంటున్నాము అన్నారు వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,డిఈఓ భిక్షపతి,డిఆడిఓ నాగిరెడ్డి,పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా మేనేజర్ నాగేశ్వర్ రావు,డిసిఓ కరుణాకర్,వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు

# తడిసి ముద్దైన ధాన్యం





**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కొల్లూరు శారాజ్ పేట కొలనుపాక గ్రామాలలో గత రెండు నెలల కిందట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఇంతవరకు ధాన్యం కొనకపోవడం వల్ల గురువారం కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. కొల్లూరు గ్రామానికి చెందిన రైతులు గాజుల మల్లేష్ కొంతం సత్తయ్య, దార ఉప్పలయ్య, రాములు గత 20 రోజుల కిందట కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ భూమి నుండి పోసిన వెంటనే కేంద్రానికి తీసుకువచ్చి ఆరబోసిన కానీ ధాన్యంకి మ్యాచర్ లేదని అధికారులు చెప్పి కొనుగోలు చేయడానికి నిరాకరించారు. రేపు చేస్తామని చెప్తే ఊరుకొని సంచులు కాంట చేసి పంపిద్దాం అనుకుంటే లారీలు లేక రైతుల అవస్థలు పడుతూ ఉదయం వేళలో టార్పిండ్లు తీస్తూ సాయంత్రం వేళలో కప్పుతో కాలం వెళ్లదీస్తున్నారు. 20 రోజులు అయినప్పటికీ అధికారులు కాంటా చేయకపోవడం బాధాకరమన్నారు. శారాజిపేట గ్రామానికి చెందిన రైతులు శేఖర్, శ్రీశైలం సిద్ధులు కర్ణాకర్ నలభై రోజులుగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి నాలుగు నుండి ఐదు లారీల గన్ని బ్యాగులు కాంటా చేసి 15 రోజులు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు కూడా కొనుగోలు చేయకపోవడం బాధాకరమన్నారు. అధికారులు ఎలక్షన్ కోడ్ పేరుతో కొనుగోలు కేంద్రానికి రావడం మార్చారు. గురువారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి టార్పిండ్లు లేచిపోయి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. శుక్రవారం ఏ ఒక్క అధికారి కూడా కొనుగోలు కేంద్రానికి రాకపోవడం విడ్డూరం అన్నారు. 15 రోజులలో రెండు మూడు వారాలు గట్టిగా పడటంతో ధాన్యం మొలకెత్తి ఉండడంతో తీసుకోవడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



మెయిన్‌లో

పాఠశాలల్లో మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలి



మెయిన్‌లో

రాష్ట్రంలో అత్యధిక శాతం సిజేరియన్లు యాదాద్రిలోనే..

## డిసిఎం బోల్తాపడి ఐదు గోవులు మృతి

**ప్రజాపక్షం /హాలియా :** మిర్యాలగూడ నుండి దేవరకొండ వైపు గోవుల లోడుతో వెళ్తున్న డీసీఎం వ్యాన్ హాలియాలో బోల్తా పడిన సంఘటనలో ఐదు మృత్యువాత పడ్డాయి. సంఘటనకు సంబంధించిన వివరాలు ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, స్థానికులు తెలిపిన ప్రకారం శుక్రవారం మిర్యాలగూడ నుండి దేవరకొండకు డీసీఎం వ్యాన్ లో గోవులను తరలిస్తున్నట్లు తెలిపారు. విక్రమాల్లో డీసీఎం వ్యాను హాలియాలో డివైడర్ను ఢీ కొట్టి బోల్తాపడడంతో అందులో ఉన్న ఐదు గోవులు మృతి చెందినట్లు చెప్పారు. మరి కొన్ని గోవులు గాయపడడంతో వాటిని చికిత్స నిమిత్తం పశువుల ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. డీసీఎం బోల్తా పడిన సమాచారాన్ని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన గోవులను చికిత్స చేయించిన వారిలో ఆర్ఎస్ఎస్ బీజేవైఎం కార్యకర్తలు పాతనబోయిన సురేష్, మేకల సతీష్, మురళి ,బాలకృష్ణ ,అనిల్, సంజయ్ తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత



**ప్రజాపక్షం /డిండి :** వేసవి కాలంలో విద్యార్థులు యువత సెల్ ఫోన్,చెడు అలవాటులకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ అన్నారు.శుక్రవారం డిండి గ్రామ క్రీడాకారులకు దినేష్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాధమోని శ్రీనివాస్ గౌడ్ ,డిండి మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, ఎస్సీ సెల్ అద్యక్షులు అవుట మల్లేష్, కాంగ్రెస్ నాయకులు కలిం, సీపీఐ నాయకులు గోవర్ధన్,ఎఐఎస్ఫ్ రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,వావిళ్ళ బాలరాజు, జంతుక రేణయ్య , అనేశ్,అరవింద్, చిరంజీవి , సైదులు , కార్తీక్, శివ,రాంబాబు,శ్రీకాంత్, రమేష్, అనిల్,మహేష్,రోహిత్,హరీష్, అజేష్, పి.అనిల్,అంజి , రాకేష్, పరమేష్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను పట్టించుకోని గ్రామ కార్యదర్శి



**ప్రజాపక్షం /నాంపల్లి :** నాంపల్లి మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆల్ ఎంప్లాయిస్ భవన్ స్థలంలోఅక్రమంగా నిర్మిస్తున్న పనులు నిలిపివేయకుండా గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల ఆల్ ఎంప్లాయిస్ భవన స్థల నాయకులు గేర నర్సింహ, కత్తి కృష్ణారెడ్డి, గాదెపాక రామచంద్రం,సిలువేరు నారాయణలు ఆరోపించారు.గత రెండు రోజులుగా గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా లేఅవుట్ పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేస్తుంటే గ్రామ కార్యదర్శి వారికీ ఎందుకు నోటీసు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.స్థానిక రాజకీయా నాయకులకు బయపడి అక్రమ నిర్మాణాలను పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. సంఘం భూమి కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ పనులు నిర్వీరంగా జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటున్నాడని తక్షణమే పనులు నిలిపివేయని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం అని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పోటీ చేయాలి



**ప్రజాపక్షం/చండూరు :** తెలంగాణ లో త్వరలో జరుగబోయో స్థానిక సంస్థల ఎన్నికల్లో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పోటీ చేయాలని నేషనల్ ఫోరం పీపుల్స్ ఎంపవర్మెంట్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరగోని కిరణ్ ఫిషర్ అడ్వకేట్ అన్నారు. దేశానికి వెన్నెముక అయినటువంటి గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించాలంటే పెద్ద మొత్తంలో యువత పాత్ర ఎక్కువగా ఉండాలని అన్నారు. త్వరలో జరుగనున్న సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయుటకు యువత ఆసక్తి చూపాలని అన్నారు. బాగా చదువుకున్న యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చదువుకున్న యువత పోటీ చేయాలంటే డబ్బు రాజకీయాల వల్ల ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. ప్రజలు ఓటును అమ్ముకోకుండా విజ్ఞాన వంతులకు అవకాశం ఇచ్చి సేవలు చేయంచుకోవాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయుటకు కనీస విద్యార్హత 10వ తరగతిని జోడించాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫోరం పీపుల్స్ ఎంపవర్మెంట్ అండ్ జస్టిస్ నల్లగొండ జిల్లా కన్వీనర్ రఘుమారెడ్డి, నాయకులు బుర్కల సైదులు ,మండల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్ షాపుల యజమానులు నఖిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని మోటకొండూరు వ్యవసాయాదికారి సుజాత తెలిపారు. ఆమే శుక్రవారం మోటకొండూర్ మండలంలో వానాకాలం సీజన్ గాను మోటకొండూర్, కాటపల్లి, మూతిరెడ్డిగూడెం గ్రామాలలో విత్తన మరియు ఎరువుల దుకాణాలలో తనిఖీ నిర్వహించి స్టాక్, బిల్ బుకులను తనిఖీ చేశారు. హెచ్టి, లూస్ పత్తి విత్తనాలు అమ్మినచో వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులకు పూర్తి స్థాయిలో విత్తన విక్రయ బిలులను విత్తన డీలర్లు అందజేయాలని ఆదేశాలు జారి చేసినట్లు తెలిపారు. రైతు సోదరులు లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి పంట కాలం పూర్తి అయ్యేవరకు బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు నల్లమాస రాజు, మధు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం : మాజీ రాజ్యసభ సభ్యులు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపు ఖాయమని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలతో కలిసి మాట్లాడారు. రాకేష్‌రెడ్డి ఉన్నత విద్యావంతుడని అతన్ని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఇప్పటివరకు నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల స్థానంలో నాలుగు సార్లు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారని మరోసారి బీఆర్ఎస్ గెలుపు తథ్యమన్నారు. ఈనెల 21న పట్టణంలోని టీఎన్ఆర్ గార్డెన్‌లో 2వేల మంది పట్టభద్రులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఈ సమావేశానికి అభ్యర్థి రాకేష్‌రెడ్డితోపాటు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరవుతున్నందున ప్రతి ఒక్క పట్టభద్రుడు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మోసిన్‌అలీ, జొన్నలగడ్డ రంగారెడ్డి, నారాయణరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, మల్లేష్‌గౌడ్, ఫయాజ్, అంజయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సాయం



**ప్రజాపక్షం /దేవరకొండ :** దేవరకొండ పట్టణానికి చెందిన ఏశాల శ్రీనివాసులు గత 3 నెలల క్రితం ఆక్సిడెంట్ అవ్వడంతో 2 నెలలుగ ఐసియు లో ఉన్నారు.దాదాపు 15 లక్షలు ఖర్చు కాగా ఇంకా కోలుకోలేదు. శ్రీనుకు ముగ్గురు అమ్మాయిలు ఉండడంతో మంచానికే పరిమితమైన అతని కుటుంబ పోషణ, ట్రీట్మెంట్ కి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తరపున 15వేల రూపాయలు అందజేశారు..ఈ కార్యక్రమంలో అన్వేష్ రెడ్డి , కేస నరేష్ , రమేష్ , అంజి , శివ పాల్గొన్నారు

## గోమాతకు ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం గోమాతకు ఆలయ అర్చకులు ముదుంబై మనోహర చార్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం శ్రీగోదా వేణుగోపాల భజనమండలి వారిచే భజనభక్తి గీతాలను ఆలపించారు.కార్యక్రమంలో ఆలయ ఇంచార్జి ఈవో టి. వెంకట చలపతి,కేసరి దేవేంద్రచారి,కుక్కల గోపయ్య,మీసాల మట్టయ్య,యరగాని గోపాలం,ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి,కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్,భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని మెయిన్‌రోడ్‌పై ధర్నా

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మార్కెట్ సెంటర్ లోని ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు భువనగిరి మెయిన్ రోడ్డుపై శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు రాకపోవడంతో రైతులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. అకాల వర్షాలు రావడంతో రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం అందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని దాన్యమును వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, మండల బిఆర్ఎస్, బిజెపి నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, గడ్డం దశరథ గౌడ్, బొబ్బల ఇంద్రారెడ్డి, బండారి సత్యనారాయణ, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, మజ్జిగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్ష పదవి బిసిలకు ఇవ్వాలి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** టీపీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కాంగ్రెస్ అధిష్టానాన్ని శుక్రవారం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ల విషయంలో తీరని అన్యాయం చేశారని, ఇప్పటికే అగ్రకులాలకు సీఎం, ఎస్సీలకు డిప్యూటీ సీఎం పదవులు ఇచ్చారని, 55శాతం ఉన్న బీసీలకు ఖచ్చితంగా టీపీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలన్నారు. స్వాతంత్ర్యం అనంతరం రాజకీయ అధికారాన్ని అగ్రవర్ణాలు అనుభవిస్తూ సహజ వనరులను గుప్పిట్లో పెట్టుకోని సమాజంపై ఆదిపత్యం చెలాస్తున్నారని, సమర్ధవంతంగా పనిచేస్తున్న బీసీ నేతలు ప్రజాధరణ పొందితే ఎక్కడ ముఖ్యమంత్రి అవుతారేమోననే భయంతో అవినీతి ముద్ర వేసి తొలగిస్తున్నారని అన్నారు.

## 20న పంచాయతీ కార్యదర్శి పై విచారణ

**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మండలం ఇడికూడ గ్రామ పంచాయితీ కార్యదర్శి సైదులు పై ఈ నెల 20న చండూరు ఎంపిడిఓ కార్యాలయంలో విచారణను చేపట్టనున్నట్లు డివిజనల్ పంచాయితీ అధికారి వెంకటేశ్వర్లు నోటీసులు జారీ చేశారు. గతంలో చండూరు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పని చేసిన సైదులు గ్రామ పంచాయితీకి సంబందించిన ఖాళీ ఇంటి స్థలాలకు పాత తేదీలలో తప్పుడు ధృవీకరణ ప్రతాలు సృష్టించి కొంతమందికి జారీ చేశారని ఆరోపించిన రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం మరియు జర్నలిస్టు తండు సాగర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహిస్తున్నట్లు డిపిఓ వేరు వేరుగా జారీ చేసిన నోటీసులలో తెలిపారు. విచారణకు అన్ని రకాల రికార్డులు తీసుకొని రావాలని కార్యదర్శికి , తగు ఆధారాలతో విచారణకు రావాలని ఫిర్యాదు దారులకు సూచించారు.

## ఒయు నుండి డాక్టరేట్ పొందిన ప్రవీణ్‌రెడ్డి



**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** ప్రముఖ కవి, రచయిత, నవలాకారుడు నర్రా ప్రవీణ్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది. నల్గొండ జిల్లా నార్కట్ పల్లికి చెందిన నర్రా వెంకట లక్ష్మి, రాంరెడ్డిల కుమారుడైన ప్రవీణ్ 2019లో జేఆర్ఎఫ్ సాధించి పీహెచ్‌డీలో చేరి,సకాలంలో తన పరిశోధనా లక్ష్యాన్ని పూర్తిచేసి విశ్వవిద్యాలయ ఆచార్యుల మన్ననలు పొందాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫసర్ డా. ఎస్. రఘు పర్యవేక్షణలో ఏనుగు నరసింహారెడ్డి సాహిత్యం సమగ్ర అధ్యయనం అనే అంశంపై సిద్ధాంత గంథ్రాన్ని సమర్పించి డాక్టరేట్ పట్టాను సాధించాడు. చిన్న వయస్సులో డాక్టరేట్ డిగ్రీని పొందిన ప్రవీణ్ ను పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.కూరెళ్ళ విఠలాచార్య, ఎం వి. గోనారెడ్డి, వేణూ సంకోజు, డా. తండు కృష్ణకౌండిన్య, డా. బెల్లి యాదయ్య, డా. చింతల రాకేష్ భవాని, ఏబూషి నరసింహ, పున్న అంజయ్య, డా. ఎండీ హసేనా, అభినయ శ్రీనివాస్, కూరెళ్ళ శ్రీనివాస్, పనకంటి భాస్కర్ రావు, నుస్రత్ అలీ, వంగాల శ్రీనివాస్ రెడ్డి వంటి ప్రసిద్ధులు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా వాసులు హర్షం వ్యక్తంచేశారు.

## బియ్యపుగింజపై శ్రీలక్ష్మీనృసింహస్వామి నామాలు రాసిన గేయవర్షిణి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** సూర్యాపేట జిల్లాలోని మఠంపల్లి మండలంలోగల మట్టపల్లిలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నృసింహస్వామి నామాలను 27,116 బియ్యపు గింజలపై పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన గుంటూరు శ్రీనివాస్, శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె గుంటూరు గేయవర్షిని రాసింది. అట్టి గింజలను ఈనెల 21న శ్రీలక్ష్మినృసింహస్వామి కల్యాణ వేడుకల్లో సమర్పించనుంది. 41రోజులపాటు గేయవర్షిణి దీక్ష చేపట్టి నామాలు రాసింది. గేయవర్షిణి పట్టణంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. సంక్రాంతి పండుగ రోజున ప్రారంభించి సెలవురోజుల్లో ఉపవాసం ఉంటూ నామాలు రాయడం ప్రారంభించి శుక్రవారం పూర్తి చేసినట్లు గుంటూరు శ్రీనివాస్ తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా సంజీవరెడ్డి

ప్రజాపక్షం /మోటకొండూరు : మోట కొండూరు మండలంలోని కొండాపురంకు చెందిన నిరుపేద గుద్దేటి ఎలేందర్ కుమారుడు గుద్దేటి దీక్షిత్ 6 సంవత్సరాల అబ్బాయి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మోట కొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి రెడ్డి పరామర్శించి, రూ.5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ, 50 కిలోల బియ్యం అందించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబనికి నా వంతు సహాయంతో పాటు కాంగ్రెస్ పార్టీ తరపున ఎల్లావేలలా అండగా ఉంటామని, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఈ కుటుంబనికి అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొడిగే భిక్షపతి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పంజల పెంటయ్య, భువనగిరి జిల్లా మీడియా కోఆర్డినేటర్ ఏకు సంతోష్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల మల్లారెడ్డి, నర్సిరెడ్డి, భిక్షపతి, పంగ్వారెక్క చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య తీర్చాలి

ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పురాతన బావి అయిన నల్లల బావి నుండి మోటార్ బిగించి మంచినీటి సమస్య గ్రామస్తులకు తీర్చాలని కొలనుపాక కాంగ్రెస్ పార్టీ తరపున ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్తు అంతరాయం కలగకుండా పలు ట్రాన్స్ఫర్ లపై ఏబీ స్విచ్ లను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు, ఉపాధ్యక్షులు పరుశురాములు, మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, యూత్ అధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు జగతయ్య, యాదగిరి రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన శుక్రవారం భువనగిరిలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన వృద్ధ లక్ష్మమ్మ ఈ నెల 16న ఇంటి నుండి బయటకు వెళ్లింది. సాయంత్రమైనా తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెంటనే బంధువుల ఇండ్లలో, గ్రామంలో భువనగిరిలో ఎక్కడ వెతికినా ఆచూకి తెలియకపోవడంతో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

## ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి



ప్రజాపక్షం/ నల్లగొండ : ఈనెల 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి రాజ్యలక్ష్మి అన్నారు.శుక్రవారం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 24 నుండి జూన్ 3 వరకు సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మొదటి సంవత్సరం ,మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు జరగనున్నాయి అన్నారు.పరీక్షల సందర్భంగా ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను, గట్టి పోలీస్ బందోబస్తు తో పాటు, 144 సెక్షన్ ను విధించాలని పోలీస్ అధికారులను, జవాబు పత్రాలను డిఆర్సి కేంద్రానికి పంపించడంలో జాగ్రత్తలు తీసుకోవాలని పోస్టల్ అధికారులను, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఉదయం ,మధ్యాహ్నం రెండు పూటలా ఏఎన్ఎం లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, అలాగే ఓఆర్ఎస్ పాకెట్లను సైతం సిద్ధంగా ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ తో పాటు, జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా ఉత్తర్వులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆర్ దస్రు,అడిషనల్ ఎస్పి రాములు నాయక్, ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ సుధీర్ కుమార్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రఫీ అహ్మద్, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ శంకర్ నాయక్, డిప్యూటీ ఆర్ ఎం మాధవి,అధికారులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లాలో చదువుతున్న ఎస్సీ విద్యార్థిని,విద్యార్థుల కొరకు 2024 2025 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఇంగ్లీష్ మీడియం 1వ తరగతి ( డే స్కాలర్ ), 5వ తరగతి ( రెసిడెన్షియల్ ) విద్యార్థిని,విద్యార్థుల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నటు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కె.లత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని,విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 10/4/2024 తరువాత రూ.1,50,000లోపు గ్రామీణ ప్రాంతములలో నివసించే వారికి, 2,00,000 లోపు పట్టణ ప్రాంతములలో నివసించే వారికి ఉండవలెను.కుల,ఆదాయ, జనన ధృవీకరణ పత్రము ( మీ సేవచే ధృవీకరణ పత్రము సమర్పణ), రేషన్, ఆధార్ కార్డు, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల బోనోఫైడ్, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో 18/05 /2024 కార్యాలయ పనిదినాల్లో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెం.3 మొదటి అంతస్తు, కలెక్టరేట్ కాంప్లెక్స్ సూర్యాపేట నందు దరఖాస్తు ఫారములు పొందవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను తేది. 07/06/2024 సాయంత్రం 5 గంటల వరకు జిల్లా షెడ్యూల్ట్ కులముల అభివృద్ధి కార్యాలయం సూర్యాపేట నందు సమర్పించాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థిని,విద్యార్థుల కుటుంబ సభ్యులతో గతంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు గానీ, బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద చదువుతున్నట్లు అయితే ఇప్పుడు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం లేదన్నారు. దీనికి సంబంధించి డ్రా కలెక్టరేట్ మీటింగ్ హాల్, కలెక్టరేట్ కాంప్లెక్స్, సూర్యాపేటలో తేది 11/06 /2024న ఉదయం 11 గంటలకు డ్రా తీయడం జరుగుతుందన్నారు. 1వ తరగతిలో దరఖాస్తు చేసుకొనుటకు తేది 13/06/2018 నుండి 12/06/2019 వరకు మధ్య కాలంలో జన్మించిన వారు మాత్రమే అర్హులని, ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని లత తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్‌రెడ్డిదే విజయం : సంకినేని

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ : పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపి బలపరుస్తున్న అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిదే విజయమని అందుకోసం సూర్యాపేట జిల్లాలోని బిజెపి కార్యకర్తలు ప్రణాళికతో పనిచేయాలని పట్టభద్రుల ఎన్నికల ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి, బిజెపి పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత అన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావుతో కలసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో మోదీ నాయకత్వంలో దేశంలో అభివృద్ధి,సంక్షేమం పెద్ద ఎత్తున జరిగిందన్నారు.తెలంగాణలో గత పదేళ్ల కాలంలో 2500 కిలోమీటర్ల జాతీయ రహదారి విస్తరణ జరిగిందని చెప్పారు.భువనగిరిలో ఎయిమ్స్‌ను కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు.కరోనా సమయంలో పేదలకు అండగా మోదీ నిలిచారని, ఇప్పటికి ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్నారని అన్నారు.మోదీ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్క పట్టభద్ర ఓటరుకు వివరించాలన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో కష్టపడిన విధంగానే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పని చేయాలన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం ప్రచారం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థికి వేయాలని, బ్యాలెట్ పేపర్ మీద ఒకటి తెలుగులో వ్రాయాలని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బిజెపికి పడే విధంగా పనిచేయాలన్నారు.శాసనమండలికి ప్రేమేందర్‌రెడ్డిని పంపిస్తే నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నిస్తారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది బిజెపి అభ్యర్థికి ఓటు వేయాలని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నాయకులు రామచంద్రయ్య, కర్నాటి కిషన్, కె.ఎస్ రత్నం, రవి, లక్ష్మణ్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులకు కొత్త సభ్యత్వాలు మంజూరు చేయాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : మత్స్యకార్మికులకు కొత్త సభ్యత్వాలు మంజూరు చేయాలని పట్టణానికి చెందిన మత్స్య కార్మిక సంఘం నాయకులు ములకలపల్లి సీతయ్య,6వ వార్డు కౌన్సిలర్ రామ్‌గోపి కోరారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మత్స్యశాఖ అధికారి ఠాకూర్ రూపేందర్‌సింగ్‌కు వారు కొత్త సభ్యత్వాల మంజూరు,మత్స్య కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 400 మంది మత్స్యకార్మికుల నుండి ఒక్కొక్కరి వద్ద రూ.2వేలు వసూలు చేవారని తెలిపారు. సభ్యత్వం కింద వసూలు చేసిన ఆ నగదును జిల్లా అధికారులకు చెల్లించకుండా స్వంత అవసరాలకు వాడుకున్నారని ఆరోపించారు. సభ్యత్వం చెల్లించిన వారిలో కొంత మంది చనిపోగా వారికి ఇన్సూరెన్స్ రాలేదన్నారు.మత్స్య కార్మికులను మోసం చేసి అక్రమంగా డబ్బులు వసూలు చేసి స్వంత అవసరాలకు వాడుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారిని కోరారు.వినతిపత్రం అందచేసిన కార్యక్రమంలో పి.వెంకటేశ్వర్లు, కె.నాగరాజు పాల్గొన్నారు.

## నర్సింగ్‌రావు మృతిపట్ల సంతాపం



ప్రజాపక్షం/ రామన్నపేట : సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు పర్స నర్సింగ రావు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ నాయకులతో కలిసి నర్సింగరావు మృతదేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో బాలగోని మల్లయ్య, ఉట్కూరు భగవంతం, గంగాపురం వెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, వీరమల్ల ముత్తయ్య, పర్స సుదర్శన్, ఉట్కూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఓఎస్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోండి



ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ : గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ గిరిజన అభ్యర్థుల నుంచి నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం కోసం అర్హులైన వారి నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం.ఏ కృష్ణన్ చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ 202425 సంవత్సరానికి సంబంధించి స్కాలర్షిప్ పొందాలనుకునే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మాస్టర్స్, పి.హెచ్.డి, రీసెర్చ్ ప్రోగ్రాం కోసం విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ఎన్ఓఎస్ స్కాలర్షిప్ అందిస్తుందని ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 31 తేదీలోపు https://overseas.tribal.gov.in ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

ప్రజాపక్షం/చౌటుప్పల్ : ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ చూపాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యశోద అన్నారు. చౌటుప్పల్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రపంచ రక్తపోటు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవాలని కోరారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. రక్తపోటు చాలా ప్రమాదకరంగా మారుతుందని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతవరణాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని, ప్రోగ్రాం ఆఫిసర్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డెమో మధుసూధన్‌రెడ్డి, మండల వైద్యాధికారి కాంటం రాజు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాని కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/చౌటుప్పల్ : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా కోరారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం రాసులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలన్నర రోజుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం జాప్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలకు ధాన్యం తడిసిపోయి రైతులు నష్టపోయారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మునిసిపల్ అధ్యక్షులు ఆకుల ధర్మయ్య, సిపిఎం నాయకులు గోశిక కరుణాకర్, బత్తుల దాసు, స్వామి, ఉప్పాగుల శ్రీను, నెల్లికంటి నర్సింహ్మా, కృష్ణ, గునమోని రాములు, కలకుంట్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.